రాగం :  రచన :

తాళం :  సంగీతం :

గానం :

# 129. కలగంటినీ - నేను కలగంటినీ

సాకీ: కలగంటినీ.... నేను కలగంటినీ....

ప॥ కలగంటినీ.... నేను కలగంటినీ.... కలగంటినీ.... నేను కలగంటినీ....
కలలోన తల్లిని కనుగొంటినీ.... కలలోన తల్లిని కనుగొంటినీ.... ॥కల॥

చ॥1 ఎంత బాగున్నదో నా కన్న తల్లీ ఎంత బాగున్నదో నా కన్న తల్లీ
ఎన్నాళ్ళ కెన్నాళ్ళ కగుపించె మళ్ళీ ఎన్నాళ్ళ కెన్నాళ్ళ కగుపించె మళ్ళీ
కలగంటినీ.... నేను కలగంటినీ.... కలలోన తల్లిని కనుగొంటినీ....
కలగంటినీ.... నేను కలగంటినీ.... కలలోన తల్లిని కనుగొంటినీ....

చ॥2 మెడలోన అందాల మందారమాల జడలోన మల్లికా కుసుమాల హేల
మెడలోన అందాల మందారమాల జడలోన మల్లికా కుసుమాల హేల
ఆ మోములో వెలుగు కోటి దీపాలు ఆ మోములో వెలుగు కోటి దీపాలు
ఆ తల్లి పాదాలు దివ్యకమలాలు ఆ తల్లి పాదాలు దివ్యకమలాలు
కలగంటినీ.... నేను కలగంటినీ.... కలలోన తల్లిని కనుగొంటినీ....
కలగంటినీ.... నేను కలగంటినీ....

చ॥3 కంచి కామాక్షి కాకున్న ఈమె కాశీ విశాలాక్షి కాకూడదేమో

కంచి కామాక్షి కాకున్న ఈమె కాశీ విశాలాక్షి కాకూడదేమో

కరుణించి చూచిన వెన్నెలలు కురియూ కరుణించి చూచిన వెన్నెలలు కురియూ

కన్నెర్ర జేసినా మిన్నులే విరుగూ కన్నెర్ర జేసినా మిన్నులే విరుగూ

కలగంటినీ.... నేను కలగంటినీ.... కలలోన తల్లిని కనుగొంటినీ....

కలగంటినీ.... నేను కలగంటినీ....

పోల్చుకున్నానులే.... పోల్చుకున్నాను వాల్చి మస్తకమునే ప్రణమిల్లినాను

అనుపమానానూన భాగ్యసముపేత అనుపమానానూన భాగ్యసముపేత

ఆమె ఎవరోకాదు భారతమాతా భారతమాతా.... భారతమాతా